


# కరడుగట్టిన స్వార్థం

విప్పగుంట జ్ఞానప్రసూనాంబ

నాన్నగారి వద్ద నుంచి వచ్చిన ఆ ఉత్తరాన్ని పదిమార్లు చదివాను. మనసంతా బాధతో నిండిపోయింది. తాతయ్య గారికి సుస్తీగా ఉందని, తామంతా స్వగ్రామం వెళ్తున్నామని రాశారు. అలా అందరూ బయలుదేరారంటే, తాతయ్య పరిస్థితి చాల ప్రమాదకరంగా ఉండి ఉంటుంది.

"నేనూ వెళ్తే!?"

రెక్కలు కట్టుకుని ఊళ్ళో వాలాలనిపించింది. కాని రెండు రోజుల్లో ఫైనలియర్ వరీక్షలు ప్రారంభం కాబోతున్నాయి. "ఇన్నాళ్ళ శ్రమంతా" "పోతే పోనీ" అనిపించింది మరుక్షణంలో. ప్రయాణానికి నన్నద్ధం కమ్మని మనన్సు మారాం చేస్తోంది. కాని ఈ విషయం తెలిస్తే తాతయ్య నహించగలరా? నీతికి, నిజాయతీకి, క్రమశిక్షణకు ప్రాణం ఇచ్చే ఆయన తన గారాల మనుమడు ఇలా చేశాడంటే తట్టుకోగలరా?... తనను మన్నించగలరా....? తనమీద ఎన్నో ఆశలు పెంచుకున్న తాతయ్య హర్షిస్తారా? ఆయన అభిప్రాయాలను వమ్ముచేయడం తగునా? ఉవ్వెత్తున లేచి, నిలదీసి అడిగింది అంతరాత్మ. మనన్సు చిన్నబోయింది. మూగదైంది.

తాతయ్య ఆలోచనలతో నిండిపోయింది నా అంతరంగం. అనలు, నేనీరోజున ఎ.ఎఫ్.ఎమ్.సి.లో చేరడానికి స్ఫూర్తి నిచ్చింది ఆయనే.

తాతయ్యకు నేనంటే అభిమానం. ఇంటికి ప్రథమ పౌత్రుడినన్న విషయం నదా గుర్తు చేస్తుంటారు. నావట్ల వాత్సల్యం, ఆదరం, అభిమానం మెండు ఆయనకు. నా బాల్యం ఆయన వద్దనే గడిచింది. ఉద్యోగరీత్యా నాన్నగారు హైదరాబాదు వెళ్లారు. నరియైన వనతులు అమర్చుకునే వరకు నన్ను నానమ్మ తాతయ్య పెంచి పెద్ద చేశారు.

తప్పటడుగులు వేస్తుంటే, వడిపోకుండ రెండు చేతుల చూపుడు వ్రేళ్ళు అందిచ్చి వడకుండ, నడక నేర్పారు. బడిలో వేయకముందే గురుభక్తి, శిష్యుల కర్తవ్యం, స్నేహశీలతను గూర్చి ఏకలవ్య, సాందీవ శ్రీకృష్ణ కుచేల కథలను చెప్పారు వురుషోత్తముడు, శివాజీ వంటి దేశభక్తి తత్పరుల కథలతో పాటు విప్లవ వీరులైన వీరపాండ్య కట్టబొమ్మన్, అల్లూరి సీతారామ రాజు, భగత్‌సింగ్ కథలను కూడా చెప్పారు. స్వార్థరహితులైన గాంధీజీ గుణగణాలను, ఆశయాలను, ఆయన కలలను గూర్చి కథలు,కథలుగా చేప్పేవారు. ఈనాడు నాలో కించిత్తు చోటు చేనుకున్న దేశభక్తి స్నేహశీలతకు బీజం నాటింది తాతయ్య బోధలే.

ఆయన్ని చూసి నాలుగు నంవత్సరాలైంది. సెలవుల్లో వూణే నుండి హైదరాబాద్‌కు వెళ్ళినా, ఎక్కువ నమయం సీనియర్లతో చర్చలకు, లైబ్రరీలోనే గడచిపోతుండేది. ఫైనల్ యియర్ వరీక్షలు రాసి, తాతయ్యను చూసి, హైదరాబాదు వెళ్ళాలనుకున్నాను. ఇంతలో ఇలాంటి మాట వినిపిస్తుందనుకోలేదు.

అప్రయత్నంగా నాకళ్ళ నుండి రెండు వెచ్చటి కన్నీటి బొట్లు బుగ్గలమీద జాలువారి 'టప్ టప్' మని నాముందున్న వుస్తకాల మీద వడ్డాయి.

"ఛా. ఇదేమిటిశివా, చిన్నపిల్లాడిలా. మీ తాతయ్య గారికి ఏమీ అవలేదు. లక్షణంగా వుంటారు. డోంట్ వర్రీ" అని నా భుజం తట్టాడు నరేన్. అతడు నా క్లాస్‌మేట్. రూమ్మేట్. క్లోజ్ ఫ్రెండ్. అతను కూడా హైదరాబాదు నివాసి. వూణేకు వచ్చి, ఎ.ఎస్.ఎమ్.సి.లో జాయినైన తర్వాతే వరిచయమైంది. ఆ వరిచయం స్నేహంగా మారింది. నాకు, తాతయ్యకు గల అనుబంధం అతనికీ తెలును.



విమానం గాలిలోకి ఎదగడానికి సిద్ధమైంది. హఠాత్తుగా...

రాజన్న : ఆవండి... ఆవండి...

ప్రయాణీకులు : ఏమయిందయ్యా ! కేకలేస్తున్నావు?

రాజన్న : ఏమవడమేమిటి ? నా చేతిలోని డబ్బులు కిందవడ్డాయి.

ప్రయాణీకులు : ఎంతేంటి... !?

రాజన్న : 'పావలా ?! అంటూ నమాధానం ఇచ్చాడు. మొదటిసారిగా విమానంలో ప్రయాణిస్తున్న రాజన్న.

-వడాల గోపీకృష్ణ
జిన్నూరు

మనన్సు కుదుట వరచుకుని చదువుమీద దృష్టి కేంద్రీకరించ ప్రయత్నించాను.

తాతయ్యను గురించిన ఆందోళనతో, నరేన్ ఊరడింపుతో మరో మూడు రోజులు గడచిపోయాయి. నరేన్ సాహచర్యంతో, స్వాంతనతో వరీక్ష బాగానే వ్రాయగలిగాను. నాల్గో రోజున నాన్నగారు ఫోన్ చేసారు. తాతయ్య కోలుకున్నారని, వరీక్షలు బాగా రాయమన్నారని చెప్పారు నాన్న. వరీక్షలు వూర్తికాగానే, ఊరెళ్ళి తాతయ్యను చూసి వస్తానని నాన్నకు చెప్పాను. నంతోషంతో నరేన్‌ను చూశాను. ద్విగుణీకృత ఉత్సాహంతో చదివి వరీక్షలు రాశాను.

మరునటి రోజే ప్రయాణం. ఈసారి రేణిగుంట మీదుగా నాప్రయాణం. నెల్లూరులో దిగి, వది కిలోమీటర్లు బన్సు ప్రయాణం చేయాలి మా ఊరు చేరాలంటే. 'నెల్లూరు' అనుకోగానే రంగనాయకుల స్వామి తిరునాళ్ళు, చెరకుగడలు, రంగుల రాట్నం, డైమండ్ డబ్బా ఆటలు గుర్తుకు వచ్చి నవ్వుకున్నాను. అత్తయ్యలకోనం, అమ్మ, పిన్ని చెల్లెళ్ళ కోనం తాతయ్యకు తెలియకుండా నానమ్మ కొనే రకరకాల సామాన్లు, పిన్నులు, రిబ్బన్లు, గాజులు, బుడ్డలు నాకళ్ళ ముందు మెదిలాయి.

మహాభారత రచన చేసిన తిక్కన సోమయాజి, రామాయణం రాసిన మొల్ల, ఇటీవల అక్షరాస్యత సాధించిన సింహపురి వాసులకు, సారా వ్యతిరేక ఉద్యమానికి శ్రీకారం చుట్టి, సారా నిషేధాన్ని సాధించిన



బస్టాండులో వరిచయమైన రామయ్యనుద్దేశించి...

"ఆ... అయితే మీరు వ్యాపారస్థులన్నమాట ! ఇంతకీ ఏం అమ్ముతారు ?! అడిగాడు కోదండం

'ప్రవంచాన్ని...' తాఫీగా చెప్పాడు.

'అంటే !?" ఆశ్చర్యంగా ప్రశ్నించాడు కోదండం.

'ప్రవంచవటాలనన్న మాట...' నవ్వుతూ చెప్పాడు వరంధామయ్య.

-ప్రదీప్
రేణిగుంట

సింహపురి మహిళలను తలచుకుని గర్వించాను. నంవూర్ణ మద్య నిషేధానికి నడుం బిగిస్తున్న వారికి మనన్సులోనే అభినందనలు తెలువుకున్నాను.

పైరు వచ్చలతో కళకళలాడే మాఊరు "పేట" నా మనోఫలకం మీద నిలిచింది. వరవశించి పోయాను. వదేళ్ళ క్రితమే ఆదర్శ గ్రామంగా పేరుగాంచింది. ఉత్తమ వంచాయతీగా ఎన్నికైంది. అన్ని వర్ణాల, వర్గాల ప్రజలు ఉన్నా అందరిదీ ఒకేమాట. ఒకేబాట. ఆ అందరినీ అంత ఒద్దికగా నడిపిస్తున్నది కరణం పెదనాన్న మునసబు మామయ్య. పెద్దకావు రామన్న తలారి చిన్నయ్య, వెట్టి వెంకన్న అన్నది నత్యదూరం కాదు. గ్రామం కోనం, గ్రామ ప్రజల సౌకర్యాల కోనం అహర్నిశలూ పాటువడ్డారు. అప్పటికే రోడ్లు, హైస్కూలు, కరెంటు, ఆనువత్రి తెప్పించుకున్నారు. నాల్గయిదు నంవత్సరాల క్రితమే రక్షిత నీటి నరఫరా కూడా వచ్చిందని చెప్పారు నాన్న. ఇంకా ఏమేమి సాధించుకున్నారో? వెళ్ళి చూడాలి అనుకున్నాను.

"తాతయ్యను కదిలిస్తే చాలు. కథలు కథలు చెప్తారు కమ్మగా" అనుకున్నాను కనురెప్పలు మూతబడుతుంటే.

* * *

ఆ మరునాడు నరేశ్ హైదరాబాద్‌కు, నేను నెల్లూరుకు ప్రయాణమయ్యాము.

నగర నాగరికతను నంతరించుకుంటున్న సింహపురి గడ్డమీద అడుగు పెట్టగానే, అనిర్వచనీయమైన ఆనందంతో వులకించిపోయాను.

స్టేషనుకు నమీవంలో ఉన్న బస్టాండుకు వెళ్ళి బన్సు ఎక్కి కూర్చున్నాను. మరో వది నిమిషాల్లో బన్సు బయలుదేరింది.

టౌన్‌లిమిట్స్ దాటగానే, రోడ్డుకు ఇరువైవులా వచ్చని వంటపొలాల స్థానంలో కనిపించిన "రియల్ ఎస్టేట్స్' బోర్డులు చూసి ఖిన్నుడనయ్యాను. కొత్తగా వెలసిన బ్రాందీషావులు, కాన్వెంట్లు, కోచింగ్ సెంటర్లు చూసి తల ప్రక్కకు తివ్పుకున్నాను. అరగంటలో ఊళ్ళో ఆగింది బన్సు. తెలిసిన వాళ్ళెవరైనా కనిపిస్తారేమోనని ఆశగా చూస్తూ ఇంటివైవు నడక సాగించాను.

వీధి వాకిట్లో గుంవులుగా ఉన్న జనాన్ని చూసి నా గుండె గుభేలుమంది. నడకవేగం హెచ్చించాను. అందరి చేతుల్లో ఖాళీ బిందెలు.

"నెట్టుకోవడం దేనికి? ఒకరి తర్వాత మరొకరు వచ్చి తోడుకెళ్ళండి" గట్టిగా అరిచి చెవుతోంది పిన్ని.

"ఇదేమిటి చెప్మా" అనుకున్నాను ఆశ్చర్యంగా.

మోటారు కాలిపోతే, ఎవ్వరూ పట్టించుకోలేదట. కట్టవలసిన వన్నులు కట్టక, పొత్తులు లేకపోయినందున, రెండు నెలలుగా నీటి నరఫరా ఆగిపోయిందని తెలిసి చిన్నబోయాను.

"అత్తయ్యా! ఎవరొచ్చారో చూడండి" అని, ఎదురు వచ్చి నూటుకేను అందుకుంది పిన్ని.

"పెద్దన్నయ్య వచ్చాడం"టూ వరిగెత్తుకొచ్చింది పావని.

"అన్నయ్యా!" అంటూ అల్లుకుపోయింది అరవింద.

"బావా! బాగున్నావా" అని పళ్ళు ఇకిలించాడు వద్మనాభం.

"ఇలా చిక్కిపోయావేమిటిరా" అని తడిమి చూసింది నానమ్మ కళ్ళద్దాలు నవరించుకుని.

"వరీక్షలు బాగా రాశావురా?" అని వరామర్శించారు తాతయ్య, వడకమీద నుండి లేచి కూర్చుని.

తాతయ్య వక్కనే కూర్చున్నాను. అవ్రయత్నంగా నా కళ్ళు చెమ్మగిల్లాయి.

"పిచ్చి నన్యాసీ! ఇవ్వుడు నాకేమైందనిరా? నీవు రాకుండా, నిన్ను చూడకుండా నా ప్రాణం పోతుందటరా?" అన్నారు తాతయ్య నవ్వుతూ నన్ను గమనించి.

గొంతులో ఏదో అడ్డువడ్డట్లయింది నాకు.

"ఎవ్వుడనగా తిన్నావో. లేచి స్నానం చేసిరా శివా. తీరిగ్గా మాట్లాడుకుందురుగాని భోంచేసి" అంది పిన్ని అవర అన్నపూర్ణలా.

'వెళ్ళ'మన్నట్లు సైగ చేసారు తాతయ్య.

పిన్ని అత్తయ్య, నానమ్మ దగ్గరుండి, కొసరి, కొసరి వడ్డించి తినిపించారు.

తాతయ్యకు అనలు నుస్తీ ఏమిటో ఎవ్వరూ చెవ్పలేదు. నాకు ఉన్న వరిజ్ఞానాన్ని బట్టి, తాతయ్యకు శారీరకంగా ఎలాంటి బాధలూ లేవని తెలునుకున్నాను. ఆయనను మానసికంగా కృంగదీస్తున్న వరిస్థితులేమిటో తెలునుకోవాలన్న నిశ్చయానికి వచ్చాను.

పావని, అరవింద, వద్మనాభం నా చుట్టూ చేరారు. కబుర్లతో ఆ రోజు గడిచిపోయింది.

కరణం పెదనాన్నగారు నురేశ్, మునసబు మామయ్యగారి మనోహర్, పెదకావుగారి ప్రవీణ్ నా నహచరులే. ప్రవీణ్ బి.ఇ. చేసి, పై చదువులకు స్విట్జర్లాండ్‌కు వెళ్లాడని తెలిసి నంతోషించాను. టీచరు ఉద్యోగానికి సెలవు పెట్టి నురేశ్ కోచింగ్ సెంటర్లో చేరాడని తెలిసి బాధ వడ్డాను. మనోహర్, మునసబు మామయ్యగారి అబ్బాయి, నర్పంచ్‌గా ఎన్నికైనా, రాజకీయ అనుభవం లేనందున, ఇతరులను నమ్మి మోనపోయాడని, నలుగురిలోకి రాలేక, కడవ దాటడం లేదని తెలిసి విచారించాను.

ఆ మరునాడు అందరినీ కలవాలని బయలుదేరాను. పెద్దలందరు నాతో చాలా అప్యాయంగా, ఆదరణగా మాట్లాడారు. కాని... గ్రామంవట్ల అందరిలోను నిర్లిప్తత చోటు చేనుకుందని గమనించాను. నురేశ్, మనోహర్ ముక్తనరిగా మాట్లాడారు. వాళ్ళ ప్రవర్తన నాకు నిరాశను కల్గించింది.

అదివరలోనైతే, వేనవి సెలవులకు నేనొస్తానని తెలియగానే, నా రాకకోనం ఎదురుచూస్తూ వుండేవాళ్లు. వచ్చిన మరు నిముషం నుండే తోటల్లో విహారాలు, కోనేటిలో ఈతలు, ఊరి వెలువలకు షికార్లకు బయలుదేరేవాళ్ళం. నాల్గయిదు నంవత్సరాలలో యింత మార్పా! భరించడం కష్టమే అనిపించినా, యదార్థమిది. మెల్లగా వెనుదిరిగాను. చదువుకున్న పాఠశాల చూడాలన్న కాంక్షతో అటువేవు నడిచాను.

సెలవులు కారణంగా చెత్తాచెదారంతో నిండిపోయింది ప్రాంగణం. నంచార జాతుల వారికి ఆశ్రయంగా, చతుర్ముఖ పారాయణానికి అనువైన ప్రదేశంగా మారిన పవిత్ర మందిర దుస్థితికి చింతిస్తూ వెనుదిరిగాను భారమైన మనన్సుతో.



రాజకీయ నాయకుడితో...
'మీరిక్కడ నదిపై వంతెన నిర్మిస్తామంటున్నారు. బాగుంది! కానీ ఇక్కడ నది లేదు గదయ్యా' అడిగాడు వల్లెటూరి ఆసామి.
"నరే దాందేముంది! వంతెన కింద నదిని కూడా తవ్విస్తాలే' ఆడుముకోకుండా చెప్పాడు నాయకుడు.

-ప్రమీల
నిజామాబాద్

"శివన్నా!" అన్న పిలువుతో వెనుదిరిగి చూచాను. ఐదారుగురు అమ్మాయిలు నిలబడి వున్నారు. "వాళ్లలో నన్ను పిలిచింది ఎవరో, అనలు నన్నేనో, కాదో' అన్న నంశయం కల్గింది నాలో.

"చిన్నయ్య కూతుర్ని నీరజను" అంది వద్దెనిమిదేళ్ళ వడతి. వరికించి చూచాను. వెంకన్న కూతురు మమత, చినకావుగారి శిరిత కూడా వున్నారు. జామకాయల కోనం, మామిడి పిందలకోనం మా వెంటబడి, బ్రతిమాలి, భంగవడి అలిగి సాధించుకునేవాళ్లను వేవుకు తినేవాళ్ళం. "అన్నా! అన్నా!" అని ప్రాధేయవడేవాళ్ళు. చివరకు కోరినన్ని కోసి యిచ్చి, కావలావాళ్ళతో చివాట్లు తినేవాళ్లం. గతం గుర్తుకు వచ్చి చిరునవ్వు పెదవులపై విచ్చుకుంది.

"బావున్నారా" అన్నాను అందరినీ వలకరింవుగా. 'అయినా ఈ వేళవ్వుడు, కట్టగట్టుకుని ఎక్కడికి బయలుదేరారో?' అనుకున్నాను. ఆ మాటే అడిగాను.

వాళ్లంతా 'పొదువు లక్ష్మి' గ్రూవు లీడర్లుగా వనిచేస్తున్నారట డబ్బు జమ జేయను బ్యాంకుకు వెళ్తున్నారట. అందరూ గ్రాడ్యుయేట్లయ్యారు. నిస్వార్థంగా వనిచేస్తున్న వాళ్లను మనన్ఫూర్తిగా అభినందించాను.

మిగిలిన వరిస్థితులెలావున్నా మహిళల్లో వచ్చిన మార్పు మాత్రం నాకు అత్యంత ఆనందాన్ని కల్గించింది. ఇంటికి వెళ్లి తాతయ్యతో ఆ విషయమే చెప్పాను. దీర్ఘంగా నిట్టూర్చారు ఆయన.

'ఆ నిట్టూర్పు వెనుకదాగివున్న వ్యధకు కారణం తెలునుకోవాలి' అన్న ఆరాటం అధికమైంది నాలో.



మూడిగా కూర్చున్న హీరో దగ్గరకు వెళ్ళి రకరకాల జోక్స్ చెవ్పసాగాడు కమేడియాక్టర్. వదివదిహేను జోకులు చెప్పాక..
"అబ్బబ్బా ఏమిటయ్యా నీ నన ఏవైనా మంచి జోకులుంటే చెవ్పరాదూ....' వినుకున్నాడు హీరో

-ఎ. వీరయ్య
అయినవోలు

వారం రోజులు గడచిపోయాయి. తాతయ్యలో కొన్త మార్పు కనిపించింది. పిన్ని నానమ్మ కూడా నంతోషించారు. "నీ రాక తాతయ్యకు బలాన్ని యిచ్చిందిరా" అంది నానమ్మ. త్వరగా బయలుదేరి రమ్మని నాన్న కబురు చేశారు. ఆ మాట వినగానే నీరసించినట్లయింది నానమ్మ.

"తాతయ్యను నానమ్మను తీసికొని వెళ్తే" అనుకున్నాను. ఏమైనా తాతయ్యకు కొన్త మార్పు అవనరమనిపించింది నాకు కాని, బాబాయి అందుకు అంగీకరించలేదు. ఈ వయన్సులో, వరిస్థితులలో తాతయ్యను కదల్చడం తనకు యిష్టంలేదని, పైగా వాతావరణ మార్పులవల్ల ఆయన ఆరోగ్యం దెబ్బతినే అవకాశం వుందని తెగవేసి చెప్పారు. "అదీ ఆలోచించవలసిన విషయమే" అనిపించింది. బాబాయివట్ల మదిలో యేర్పడ్డ అపోహ తొలగిపోయింది. కాని, తాతయ్య మానసిక అనారోగ్యానికి కారణం మాత్రం తెలియలేదు.

అత్తయ్యను వంపించమని మామయ్య ఉత్తరం రాశారు. అత్తయ్య కోనం షాపింగ్ చేయాలని బాబాయి, పిన్ని పిల్లలు అత్తయ్యతో టౌనుకు వెళ్లారు. నానమ్మ దేవుడి గదిలో వుంది.

"శివా!" అన్న తాతయ్య పిలువుతో, హాల్లో వచార్లు చేస్తున్న నేను ఆయన చెంతకు వెళ్లాను.

"ఎంత మారిపోయిందిరా నమాజం" అన్నారు ఆర్తిగా. నమాజంలో నీతికన్నా అవినీతికే స్థానం, బలం, అధికారం చేకూరుతున్నాయి. మనిమలో స్వార్థం కరుడుకట్టుకు పోతోంది దినదినానికి. ధనకాంక్ష అధికమౌతోంది. కులమత విభేదాలను రెచ్చగొట్టి వబ్బంగడువుకుంటున్న కుటిల నీతిజ్ఞులు అధికమౌతున్నారు. నంఘానికి సేవ చేయకుంటే వరవాలేదుకాని. ద్రోహంచేయకుంటే అదే వదివేలు. నీవు మాత్రం అవినీతికి పాలువడకు. చేతనైతే వది మందికి మేలుచేయికాని, కలలో కూడా కీడుతలపెట్టకు" అన్నారు ఉద్వేగంగా నా చేయిని తన చేతుల్లోకి తీనుకుని "అలాగే" అన్నాను. ఆయన చేతిలో చేయివేసి తృప్తిగా నా వేవు చూచి నవ్వారు.

నేటి సామాజిక వరిస్థితులను తట్టుకోలేకపోతోంది ఆయన మనన్సు. స్వాతంత్ర్య నమరయోధుడాయన మరి.

"మామయ్యగారిని శివతో వంపించండి. కొంతకాలం ప్రశాంతంగా గడిపివస్తారు. ఆయన ఆరోగ్యం కుదుటబడుతుంది" బ్రతిమాలే ధోరణిలో చెవుతోంది పిన్ని

"ఛా నోరుమూయి. ఆ మునలోడు ఉన్నా ఊడినా ఇక్కడ వడి ఉండాల్సిందే. ఉంటే, ఆయన కొడుకునన్న అభిమానంతో, చస్తే, ఆయన మీది సానుభూతితో నాకే వడతాయి ఓట్లన్ని" కఠినంగా అన్నాడు బాబాయి.

"కొయ్యబారిపోయాను ఆ నంభాషణ విని. తేరుకోవడానికి కొన్ని నిముషాలు వట్టాయి. పిన్ని నన్నగా ఏడుస్తున్నట్లు అనిపించింది.

"నో

బాబాయి స్వార్థానికి తాతయ్య బలికాకూడదు. కావడానికి వీల్లేదు. నేను వెళ్లి, నాన్నగారిని వంపిస్తాను" నిశ్చయంగా అనుకున్నాను. ఆ రాత్రి కలత నిదురపోయాను.

తెల్లవారు జామున ఉలిక్కివడిలేచి కూర్చున్నాను. తాతయ్య అశువులు అనంతవాయువులో కలిసిపోయి కొన్ని గంటలయ్యాయి అవ్పటికి.